


విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 03-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 219 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఏపీకి రావలసిన నిధులు మంజూరు చేయండి

## రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలుపై చర్చ

## ప్రధాని మోడీ తో ముగిసిన సీఎం జగన్ భేటీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. 45 నిమిషాలకు పైగా ప్రధానితో సీఎం సమావేశమయయారు. రెవెన్యూ లోటు భర్తీ, పోలవరం ప్రాజెక్టు, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో తారతమ్యాల సవరణ, ఏపీఎండీసికి గనులు కేటాయింపు, మెడికల్ కాలేజీలు తదితర అంశాలను ప్రధానికి సీఎం నివేదించారు. ఈ మేరకు వినతిపత్రాన్నికూడా అందించారు. 2014-15కు సంబంధించిన పెండింగ్ బిల్లుల రూపంలో, 10వ వేతన సంఘం బకాయిల విషయంలో, డిస్కంల ఆర్థిక పునర్ వ్యవస్థీకరణ ప్యాకేజీ రూపంలో, వృద్ధులకు పెన్షన్లు, రైతుల రుణమాఫీకి సంబంధించి మొత్తంగా రూ.32,625 కోట్లు రెవెన్యూ గ్యాప్ కింద రాష్ట్రప్రభుత్వానికి రావాల్సి ఉంది. ఈ అంశంపై వెంటనే దృష్టిసారించి నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం రూ.6,627.86 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలోని విద్యుత్‌పంపిణీ, ఉత్పాదక సంస్థలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ వ్యవహారాన్ని వెంటనే సెటిల్ చేయాల్సిందిగా సీఎం విజ్ఞప్తి చేశారు. 2016-17 నుంచి 2018-19 వరకూ అప్పటి ప్రభుత్వ నిర్దేశించిన పరిమితికి మించి చేసిన అప్పులను పరిగణలోకి తీసుకుని, ఇప్పుడు రుణ పరిమితిలో కోత విధిస్తున్నారు. గడచిన తరువాయి 2లో..



# ప్లాస్టిక్ వద్దు... పేపర్ సంచులు ముద్దు

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించండి

## సుప్రీంకోర్టు జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలలో అసంఘటిత రంగ కార్మికుల్లో అవగాహన కల్పించడం కోసం నాల్సా అద్వర్యములో ఎయు కన్వెన్షన్ హాల్లో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే దుస్ప్రభవాల పట్ల అవగాహన కల్పించడం కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రకార్యక్రమంలో సుప్రీం కోర్టు జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్ పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అందరూ ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావలను పర్యావరణానికి ఏవిధమైన నష్టం కలిగిస్తుంది అనేది వివరించారు. పూర్వ కాలములో ప్రజలు ప్రకృతిని పూజించేవారు అని భూమిని మన పెద్దలు పూజించేవారు అని అదే స్పూర్తి తో మనం ఈనాడు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఈ భూమండలన్ని రక్షించుకోవాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ తరువాయి 7లో..

# నాణ్యమైన వైద్యం జగనన్న లక్ష్యం

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని

అమరావతి: రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అత్యంత సులువుగా, పూర్తిగా ఉచితంగా అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్‌లో గురువారం మంత్రి విడదల రజిని ఎన్‌హెచ్‌ఎం విభాగం ఉన్నతాధికారులు, కమిషనర్ నివాస్‌తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్.. వైద్య తరువాయి 7లో..



# న్యాయ వ్యవస్థ ఒక్కరి ప్రయోజనాలకోసం పనిచేయదు

## : సీజేఐ జస్టిస్ ఎన్వీరమణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్ చంద్రశర్మ తో కలిసి జిల్లా కోర్టుల తరువాయి 7లో..



# సీనియర్ పాత్రికేయులు దుర్గారావు కన్నుమూత






విశాఖపట్నం (విజయభాను న్యూస్): వివిధ పత్రికలు, చానల్స్ లో పనిచేసి జర్నలిజం రంగంలో వివిధ సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, వైజాగ్ జర్నలిస్టు ఫోరం కార్యదర్శి, జేశాప్ వ్యవస్థాపక అధ్యక్షులు సోడిశెట్టి దుర్గారావు విశాఖలోని ఏ.ఎన్ బీచ్ ఆస్పత్రిలో గురువారం కన్నుమూశారు. గత కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో దఫా దఫాలుగా చికిత్స పొందుతున్నారు. దుర్గారావు ఆంధ్రజ్యోతి , వార్త , లీడర్ , ఆంధ్రప్రభ, విజన్ దినపత్రికలలో క్రైం రిపోర్టర్ , బ్యూరో చీఫ్ గా పని చేశారు . ఎక్సెల్ మీడియా లోకల్ ఛానల్ లోనూ చేశారు . 2012 నుంచీ సిరా పత్రిక స్థాపించి ఆ పత్రిక ఎడిటర్ గా కొనసాగుతున్నారు . ఆయన మృతి పట్ల పలువురు సీనియర్ పాత్రికేయులు , జర్నలిస్టు లు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు . వారి సంతాపాన్ని తెలియ జేశారు.మృతదేహాన్ని లీడర్ పత్రిక ఎడిటర్ వీవీ రమణ మూర్తి , వీజె ఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు, విజన్ పత్రిక ఎడిటర్ ఎస్ . ఎస్ . శివ శంకర్ , వీజే ఎఫ్ సహాయ కార్యదర్శి దాడి రవి కుమార్ , ఏపీ మీడియా ఫెడరేషన్ అధ్యక్షులు బి . రవికాంత్ APBJA విశాఖజిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు , జేసాప్ ప్రతి నిధులు ఏంఎస్ఆర్ ప్రసాద్ , వాల్మీకి నాగరాజు , శేషు తదితరులు సందర్శించారు.

జర్నలిస్ట్ దుర్గారావు మృతిపై ఏపీడబ్ల్యూజేఎఫ్ , ఏపీ బీజేఏలు దిగ్భ్రాంతి విశాఖపట్నం , న్యూస్ విజన్ : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యదర్శి , సీనియర్ జర్నలిస్టు ఎస్ . దుర్గారావు అకాల మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ , ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్లు దిగ్భ్రాంతిని వ్యక్తపరిచాయి . అందరితోనూ మంచిగా ఉంటూ ఉత్తమ వ్యక్తిత్వం గల దుర్గా రావు అని కొనియాడారు

# టీడీపీలో మహిళలకు గౌరవం లేదు

- చంద్రబాబు,లోకేశ్ లకు స్త్రీలు నాయకత్వానికి పనికిరారన్న భావన
- రూ.700 కోట్లతో ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారం
- ట్విట్టర్ వేదికగా ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తెలుగుదేశం అధినేత చంద్రబాబు, అతని కుమారుడు లోకేశ్ లు స్త్రీలంటే బానిసలు, నాయకత్వానికి పనికిరారు అనే భావనతో ఉంటారని వైఎస్‌ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. తెలుగుదేశం పార్టీలో మహిళలంటే ఎంత చిన్నచూపో అనేక సందర్భాల్లో బయటపడిందని చెప్పారు. ఆరోజుల్లోనే జయప్రదంగా నలుపును తెలుపు చేసుకున్నారని ఆ ప్రయోగాలు ఇప్పటికీ ఆ పార్టీలో కొనసాగుతున్నాయని అన్నారు. చంద్రబాబు వలంటీర్లు తలుపులు కొడుతున్నారని తరువాయి 2లో..





టెక్కలి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ కొర్ల రేవతీపతి 13 వ వర్ధంతి సందర్భంగా వారి కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి డా. కిల్లి కృపారాణి, మాజీ శాసన సభ్యులు కొర్ల భారతి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, టి.బి. జె గుప్తా, నందికేసు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు ఏజెన్సీ లో స్వరూపానందేంద్ర పర్యటన



పెందుర్తి (విజయభాను న్యూస్): విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి శనివారం(4వ తేదీన) అల్లూరి జిల్లాలో పర్యటించనున్నారు. పాడేరు, హుకుంపేట, పెదబయలు మండలాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన ఆలయాలను స్వామీజీ గిరిజనులకు అంకితం చేస్తారు. ఈ మేరకు పాడేరు మండలం దబ్బపుట్టులో ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్వరూపానందేంద్ర స్వామి హాజరవుతారు. అక్కడ టీటీడీ నిధులతో నిర్మించిన రామాలయంలో పూజలు నిర్వహిస్తారు. స్వరూపానందేంద్ర స్వామి పర్యటన కోసం స్థానిక ధార్మిక వేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతకుముందు పాడేరులో మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని స్వరూపానందేంద్ర స్వామి సందర్శిస్తారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీకి రావలసిన నిధులు మంజూరు చేయండి

మూడేళ్లలో రూ.17,923 కోట్ల రూపాయల మేర రుణ పరిమితిలో కోత విధించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటన్నవి రుణాలే కాని, గ్రాంట్లు కావు. కోవిడ్ లాంటి విపత్తుల దృష్ట్యా ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రధానిని సీఎం కోరారు.

"సవరించిన అంచనాల ప్రకారం పోలవరం ప్రాజెక్టు అంచనాలను రూ.55,548.87 కోట్లకు ఖరారు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికే సాంకేతిక సలహా మండలి దీనికి ఆమోదం తెలిపింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డ్రింకింగ్ వాటర్ కాంపొనెంట్‌ను ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్భాగంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో జాతీయహోదా ప్రాజెక్టుల విషయలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అనుసరించాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని కాంపొనెంట్‌వారీగా విడివిడిగా కాకుండా... మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని పరిగణలోకి తీసుకుని రియింబర్స్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఆంక్షల వల్ల రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులను ఖర్చు చేసిన రూ.905.51 కోట్ల రూపాయలను చెల్లించలేదన్న సీఎం. ప్రాజెక్టుకోసం చేసిన ఖర్చును 15 రోజుల్లోగా చెల్లించేలా చూడాలని" సీఎం వైఎస్ జగన్ కోరారు.

ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ఇవ్వాల్సిన ప్యాకేజీని డీబీటీ పద్ధతిలో చేయాలని, దీనివల్ల చాలావరకు జాప్యాన్ని నివారించవచ్చంటూ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా, సజావుగా సాగడానికి వీలుగా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే మొదటి స్పెల్‌లో నిధులు అడ్వాన్స్‌గా ఇస్తే.. వీటికి సంబంధించి 80శాతం పనులు పూర్తైన తర్వాత రెండో స్పెల్‌లో మిగిలిన నిధులు ఇవ్వాలని సీఎం కోరారు.

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో ఉన్న అసమానతలను తొలగించాలని సీఎం కోరారు. కేంద్ర రాష్ట్రానికి చెందిన సంబంధిత శాఖల అధికారులతో నీతి ఆయోగ్ సమావేశమై, ఆహార భద్రతా చట్టం కింద రాష్ట్రానికి ఇస్తున్న బియ్యం తక్కువగా ఇస్తున్నట్టు గుర్తించిందని, దీన్ని వెంటనే పునఃసమీక్షించాలని చెప్పిందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జాతీయ ఆహారభద్రతా చట్టం కింద ఇస్తున్న బియ్యంలో దేశంలో నెలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ ఉందని, ఇందులో రాష్ట్రానికి కేటాయింపులు చేస్తే సరిపోతుందంటూ నీతి ఆయోగ్ సిఫార్సు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. నెలకు 0.77లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అదనంగా రాష్ట్రానికి ఇవ్వాలంటూ నీతిఆయోగ్ సిఫార్సును ప్రధాని దృష్టికి సీఎం తీసుకెళ్లారు. అలాగే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద కూడా తక్కువ కేటాయింపులు ఉన్నాయన్న ముఖ్యమంత్రి.. దాదాపు 56 లక్షల కుటుంబాలు కవర్ కావడం లేదని, వీరికిచ్చే బియ్యం సబ్సిడీ భారాన్ని రాష్ట్రం భరిస్తోందంటూ ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

"రాష్ట్రంలో కొత్తగా 13 జిల్లాలను ఏర్పాటు చేశాం. దీంతో జిల్లాల సంఖ్య 26కు చేరింది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. కొత్తగా మరో 3 మెడికల్ కాలేజీలకే కేంద్రం అనుమతి ఇచ్చింది. వీటి పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొత్తంగా 26 జిల్లాలకు 14 మెడికల్ కాలేజీలు ఉన్నట్టు అవుతుంది. రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండాలంటే.. మెడికల్ కాలేజీలు చాలా అవసరం. మిగిలిన 12 కాలేజీలకు అనుమతులు మంజూరుచేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. విశాఖ సమీపంలోని భోగాపురంలో ఎయిర్‌పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. గతంలో ఇచ్చిన క్లియరెన్స్ గడువు ముగిసింది. తాజాగా క్లియరెన్స్ ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మేరకు పౌరవిమానయానశాఖకు తగిన ఆదేశాలు ఇవ్వగలరని సీఎం కోరారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వాణిజ్యపరంగా ఈ ప్లాంట్ నడిచేందుకు నిరంతరాయంగా ఐరన్ ఓర్‌సరఫరా చేసేందుకు వీలుగా ఏపీఎండీసీకి ఇనుపగనులు కేటాయించాలని కోరుతున్నాం. రాయలసీమ ప్రజల జీవనోపాధికి, ఈప్రాంతంలో ఆర్థిక ప్రగతికి స్టీల్‌ప్లాంట్ అన్నది చాలా అవసరం. ఇంటిగ్రేటెడ్ బీచ్ శాండ్ మినరల్స్ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళిక వేస్తోంది. ఈ రంగంలో దాదాపు రూ.20వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలున్నాయి. 16 చోట్ల బీచ్‌శాండ్ మినరల్స్ ప్రతిపాదనలను అందించాం. 14 చోట్ల అనుమతులు పెండింగులో ఉన్నాయి. ఏపీఎండీసీకి వీటిని కేటాయించాల్సిందిగా సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు.

# మానసిక రుగ్మతలతో భాదపడుతున్న నిరాశ్రయుల'ను ఆదుకోవాలి

### - సందీప్ పాండే, రామోన్ మెగసెసే అవార్డు గ్రహీత




మద్దిలపాలెం(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మానసిక రుగ్మతలతో భాదపడుతున్న నిరాశ్రయులు లేకుండా చేయడానికి 'మనో బంధు' సంస్థ ప్రయత్నాలకు తోడ్పాటు అందించాలని రామోన్ మెగసెసే అవార్డు గ్రహీత సందీప్ పాండే కోరారు. గురువారం ఉదయం ద్వారకా నగర్ లోని పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది మానసిక రుగ్మతలతో భాదపడుతున్న నిరాశ్రయులు అత్యంత దుర్భర స్థితిలో జీవిస్తున్నారు. తైల సంస్కారం లేని జుట్టు, చిరిగిన దుస్తులతో తమలో తాము నవ్వుకుంటూ రోడ్లపై తిరుగాడుతూ దేశంలో ఏ నగరానికి వెళ్లినా వీరు కనిపిస్తుంటారు. రోడ్లపై తిరుగాడుతూ మురికి కాల్వల నుండి నీళ్లు తాగుతూ, చెత్త నుండి ఆహారం సేకరించి తింటూ అంత్యత దుర్భర స్థితిలో జీవిస్తున్నారు. దేశంలో అంత్యత పేదల కంటే కూడా వీరి పరిస్థితులు ఘోరంగా ఉన్నాయంటే అది అతిశయోక్తి కాదు. ఎందుకంటే వీరికంటూ ఎవరూ లేరు, వీరు స్వీయ రక్షణ చూసుకోలేని స్థితిలో ఉన్నారు. తెలుగు రాష్ట్రాలలో మానసిక రుగ్మతలతో బాధపడే నిరాశ్రయుల సమస్యలపై పని చేయడానికి ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, ప్రముఖ సామాజిక కార్యకర్త భూపతిరాజు రామకృష్ణం రాజు, మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ భరత్ వట్వాని(ముంబాయి), 'అసోసియేషన్ ఫర్ అర్బన్ అండ్ ట్రైబల్ డెవలప్మెంట్' (ఎయుడిటి)కి చెందిన ప్రగడ వాసు ల ఆధ్వర్యంలో 'మనో బంధు' సంస్థ ను మార్చ్ 2022 లో ప్రారంభించాము.

-మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 అనుసరించి ఏర్పాటు చేయాల్సిన రాష్ట్ర, జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు జాప్యం లేకుండా ఏర్పాటు చేయాలి.

-రాష్ట్రంలో 'మానసిక రుగ్మతలతో భాదపడుతున్న నిరాశ్రయుల' జనగణన సత్వరమే చేపట్టాలి.

-రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద సేవ సంస్థల సహకారంతో సమస్య ఉన్న వారినందరినీ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాలి. -ప్రస్తుతం పూర్తి స్థాయి మానసిక చికిత్సాలయం కేవలం విశాఖపట్నంలలో మాత్రమే ఉంది. దీని సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉంది. జిల్లా, మండల స్థాయి ఆసుపత్రులలో మానసిక చికిత్స అందించడానికి కనీస సదుపాయాలు కల్పించాలి. ఆదరించే వారు లేక, ఎటువంటి దిక్కు లభించక మానసిక అనారోగ్యాలకు గురయిన వారు నిరాశ్రయులై వీధులలో తిరుగుతూ ఉండడం మానవత్వానికే మచ్చ. అటువంటి వారిని సమీకరించి, వారికి తగు వైద్య, వసతి సదుపాయాలు ఏర్పర్చి, వారిని తమ కుటుంబాలతో తిరిగి కలసి విధంగా చేయడం కోసం "మనోబంధు" ద్వారా కృషి చేస్తున్నామన్నారు. మనో బంధు వ్యవస్థాపక సభ్యులు భూపతిరాజు రామకృష్ణం రాజు , ఏ యు టి డి సంస్థ ప్రతినిధి ప్రగడ వాసు, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రామానంద శతపతి, సమాలోచన ప్రతినిధి చక్రధర్, సామాజిక కార్యకర్త దశరథ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో మహిళలకు గౌరవం లేదు

నిందించింది కూడ అందుకేనాని అన్నారు.

టీడీపీలో మహిళలకే కాదు, ఎవరికీ గౌరవం లేదని పేర్కొన్నారు. ఆ పార్టీలో వెన్నుపోటు కుట్రలో కత్తి అందించిన వారు, నెత్తుటి మరకలు తుడిచిన వారంతా 'బారాహ్ ఖూన్ మాఫ్' అన్నట్టు పునీతులయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబు నీడలో దోచుకుని బాగుపడింది వాళ్లేనన్న ఆయన ప్యాకేజి కోసం పనిచేసే పాలేర్లు తప్ప పచ్చ పార్టీలో బడుగువర్గాల వారు కనీస ప్రాధాన్యత లేనివారుగా మిగిలిపోతున్నారని చెప్పారు. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు ఉద్దానం సమస్యకు పరిష్కారం చూపలేక పోయారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.700 కోట్లతో ఉద్దానం సమస్యకి శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. కిడ్నీ రీసెర్చ్ సెంటర్,ఉద్దానం మంచినీటి పథకం పనులు ఇప్పటికే 80 శాతం పూర్తయినట్టు చెప్పారు.

# ఏపీపీఎస్సీ వారు, గ్రూప్ వన్ మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థుల సందేహాలు తీర్చాలి

**- వీరందరితో ఇంటర్వ్యూలు నిర్వహించే లోపే ముఖాముఖి జరపాలి**

**- ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్**




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): ఏపీపీఎస్సీ వారు, గ్రూప్ వన్ మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థుల సందేహాలు తీర్చాలి, వీరందరితో ఇంటర్వ్యూలు నిర్వహించే లోపే ముఖాముఖి జరపాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ కోరారు. డిజిటల్ వాల్యుయేషన్ వల్ల లబ్ధిపొందిన వారు కొంతమంది అయితే మాన్యువల్ వాల్యుయేషన్ వల్ల లబ్ధి పొందిన వారు మరి కొందరు అని చాలామంది అనుమానం పడుతున్నారు, మొత్తంగా గ్రూప్స్ కి ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల అందరూ గందరగోళంలో ఉన్నారు, సంవత్సరాల తరబడి తల్లిదండ్రుల కష్టార్జితం పై ఆధారపడి చదువుతున్న వీరి శ్రమ వృధా కాకూడదు అని,డిజిటల్ మరియు పెన్నూ పేపర్ కరెక్షన్ విధానం ,స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు నీ అందరినీ ఇంటర్వ్యూ కి పిలిస్తే వారికి న్యాయం జరుగుతుంది..లేదా మొత్తం 2018 గ్రూప్ 1 పరీక్ష రద్దు చేసి ఉండేట్టు చూడాలని, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 4న స్వామి వారి హుండీ లెక్కింపు

### - సహాయ కమీషనర్ వి.హరిసూర్యప్రకాశ్ -

శ్రీకాకుళం : అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి హుండీలను ఈ నెల 4న లెక్కించనున్నట్లు సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి.హరిసూర్య ప్రకాశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. జూన్ 4వ తేది ఉదయం 09.00గం.లకు దేవాదాయ సమక్షంలో అనువంశిక ధర్మకర్త, పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామపెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## జూన్ 5 న నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీకాకుళం, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్ & సేనోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా సమావేశం, జిల్లా నూతన కార్య వర్గం ఎన్నికలు జూన్ 5 వ తేదీన అనగా ఆదివారం ఉదయం 10.00 గంటలకు మండల ప్రజా పరిషత్(ఎం పి డి ఓ ఆఫీస్ ) శ్రీకాకుళంలో జరుగనని ఏపీ టైపిస్ట్, స్టెనో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సి.శంకర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేయుచున్న టైపిస్ట్ & స్టెనోగ్రాఫర్స్ సభ్యులు సదరు ఎన్నికలకు విధిగా హాజరై సంఘ బలోపేతమునకు తోడ్పడవలసినదిగా ఆయన కోరారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. చిన్నారావు వ్యవహరిస్తున్నారు అని తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు దుర్గా రావు మృతి తీరనిలోటు

### - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ నగర శాఖ సంతాపం



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): విశాఖ జిల్లాలో సీనియర్ జర్నలిస్ట్ సోడిశెట్టి దుర్గారావు అకాల మృతి పై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ నగర శాఖ విచారం వ్యక్తం చేసింది. అనగారిన వర్గాల కు మేలు చేసే క్రమంలో దుర్గారావు ఎన్నో వార్తలు దాదాపు రెండు దశాబ్దాల పాటు అందించారని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ అధ్యక్షులు రావుల వలస రామచంద్ర రావు గుర్తు చేశారు. ఆంధ్రజ్యోతి వార్త తో పాటు సిరా అనే సొంత పత్రిక ద్వారా ప్రజా సమస్యలపై దుర్గారావు అనితర కృషి చేశారని అన్నారు. ఆయన మృతి కేవలం జర్నలిస్టులకు మాత్రమే కాక ఈ సమాజానికి తీరని లోటని ఏపీయూడబ్ల్యూజే నగర శాఖ అధ్యక్షులు రామచంద్ర రావు, ప్రధాన కార్యదర్శి కే .చంద్రమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి పలువురు చేరిక

## కండువా కప్పి పార్టీలోకి అహ్వానించిన మాజీ మంత్రి బండారు



పరవాడ (విజయభాను న్యూస్) : మాజీమంత్రి వర్యులు బండారు సత్య నారాయణ మూర్తి మాజీ జడ్పీటిసి పైలా జగన్నాధ రావు, మాజీ ఎంపిపి మాస వరపు అప్పలనాయుడు, పరవాడ మండల తెలుగు దేశం పార్టీ అధ్య క్షులు వియ్యపు చిన్నా ఆధ్వర్యంలో తిక్కవాణిపాలెం గ్రామ ఉప సర్పెంచ్ చేపల దేముడమ్మామరియు చేపల అప్పలరాజుతో, గ్రామంలో 50 కుటుంబాలు సుమారు 200 మంది తెలుగుదేశం పార్టీ లో చేరారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి అట్టా సన్యాసి అప్పారావు, మాజీ ఎంపిటీసి కుంద్రపు శ్రీరామ్ మూర్తి ఓమ్మి వెంకటరవు, బొండా సన్నిదేముడు, రాయవరపు దేముడు, బొండా తాతరావు , ఇందల కొండలరావు, పైలా వరలక్ష్మి, జాజుల చిన్నారావు, రొంగల గోపాలకృష్ణ, ఓర్రి పర్దేశినాయుడు, గొంప మారునాయుడు, పైలా అక్కునాయుడు, చింతకాయల అమర్, ఐటిడిపి ఇంచార్జ్ కారుకొండ నరేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ. కోటి 50 లక్షలతో

# నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండల పరిషత్ నూతన భవన నిర్మాణానికి రూ. ఒక కోటి యాభై లక్షల నిధులతో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరిభాస్కరరావు మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు సహాయ సహకారాలతో ఈ నిధులు మంజూరు అయినందుకు అభినందనలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న సొంత మండలం, అటు నియోజకవర్గ అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరే బాబురావు, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 5 వరకు స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో

# కిక్ బాక్సింగ్ ఇండియా లీగ్ టోర్నమెంట్ నిర్వహణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 3 నుంచి ఐదో తేదీ వరకు మూడు రోజుల పాటు స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో కిక్ భాక్సింగ్ ఇండియా లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేశంలోనే మొదటిసారిగా విశాఖలో ఈ టోర్నమెంట్ జరుగుతోందన్నారు. దేశ నలుమూలల నుంచి 18 ఏళ్ళ పైబడిన 350 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. ఐపీఎల్ మాదిరిగా ఉత్కంఠభరితంగా ఈ టోర్నమెంట్ కొనసాగుతుందన్నారు. చివరి రోజు 5వ తేదీన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్, బెల్టు తో పాటు 20 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం టోర్నమెంట్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టోర్నీ నేషనల్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్రి బాబి జన్మదిన వేడుకలు



అనకాపల్లి ( విజయభాను న్యూస్) : అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామ మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) జన్మదిన వేడుకలు గురువారం తుమ్మపాల లో ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా బాబి యువసేన' బాబి మిత్రమండలి ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ కేక్ కటింగ్ లు నిర్వహించారు .అలాగే గ్రామంలో సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై బాబీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూల మాలలు' శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. బాబి గ్రామానికి అందించిన సేవలు మరువలేనివని గ్రామస్తుల గుండెల్లో బాబీ నిత్యం నిలిచి ఉంటారని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా గడుపుతూ ప్రజలకు నిత్యం సేవలందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే బాబి తనయుడు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బాబీ జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి .ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాడుగుల నియోజవర్గం పరిశీలకులుగా

# కొటాన రాము నియామకం



సబ్బవరం (విజయభాను న్యూస్): నూతనంగా మాడుగుల నియోజకవర్గ పరిశీలకులుగా ఎన్నికైన కొటాన రాము గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు బూడి ముత్యాలనాయుడుని తన క్యాంప్ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాకోటాన రాము మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రామ కమిటీలు మరియు అనుబంధ విభాగాల కమిటీలు గురించి చర్చించడం జరిగింది త్వరలోనే అన్ని కమిటీలను వేసి పార్టీ జిల్లా అధ్యక్షులు కరణం ధర్మ శ్రీ కి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

# విద్యుత్ షాక్ కు గురై లైన్‌మేన్ దుర్మరణం





ములగాడ (విజయభాను న్యూస్ ): పారిశ్రామిక ప్రాంతం ఏపీ ఇపిడిసిఎల్ శ్రీహరిపురం ఉప ప్రాంతీయ విద్యుత్ కార్యాలయం పరిధిలో విద్యుత్ స్తంభం పై విధులు నిర్వహిస్తున్న లైన్ మేన్ వలి విద్యుత్ షాక్ కు గురై అక్కిడికక్కడే దుర్మరణం చెందాడు . శ్రీహరిపురం పవన్ సాయి హాస్పిటల్ వద్ద గురువారం ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .......

బుధవారం కురిసిన గాలి వానకు చెట్లు విరిగి పడిపోవడం తో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దింతో విద్యుత్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న లైన్ మేన్ వలి వినియోగదారుల ఫిర్యాదు మేరకు అధికారుల ఆదేశాలతో విద్యుత్ పునరుద్దించాడనికి స్తంభం ఎక్కి మరమత్తు చేస్తుండగా వలి ఒక్కసారిగా విద్యుత్ షాక్ కి గురై దుర్మరణం చెందాడు. సంఘటన వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు , విద్యుత్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం కే జి హెచ్ కి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు. మృతుడు నక్కపల్లి ప్రాంతానికి ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి అని ఏపీ ఇ పి డి సి ఎల్ లో 6నెలలుగా జూనియర్ లైన్ మేన్ గ విధులు నిర్వహిస్తున్నట్లు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

# అమ్మ ఒడి పథకం కు నిబంధనలు దేనికి

## టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : అమ్మఒడి పథకానికి మంగళం పాడే దిశగా ప్రతి ఏడాది లబ్ధిదారులకు ఆంక్షలు విధిస్తూ తగ్గిస్తున్నట్లు టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. గత రెండేళ్లుగా అమ్మ ఒడి డబ్బులు డిసెంబర్ లేదా జనవరిలో తమ ఖాతాలో జమ కావలసిన డబ్బులు కు ఆశ పడే తల్లులకు ఈ ఏడాది నిరాశే మిగులుతుందనీ చెప్పారు. అమ్మ ఒడి పథకం ప్రారంభం నాటి నిబంధనలు ఒక్కొక్క ఏడాది కొత్త సవరణలు చేస్తూ లబ్ధి పొందే విద్యార్థుల తల్లుల సంఖ్య తగ్గిస్తూ వస్తున్నారనీ తెలిపారు.ఈ పథకం మొదలైన ప్రారంభంలో తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చదువుకునే పిల్లలుకు వర్తిస్తుందని, ఈ పథకం మొదలైన కొద్ది రోజులకే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఏడు లక్షల తెల్ల రేషన్ కార్డులను రద్దు చేయడం గమనార్హమనీ అన్నారు. రెండో ఏడాది వచ్చేసరికి లబ్ధిదారులను తగ్గించడానికి ఒక ఇంట్లో ఒకరికి మాత్రమే ఇవ్వడం, అంతేకాకుండా హాజరు తో ముడి పెట్టడమే కాకుండా, గృహా లకు వచ్చే కరెంట్ బిల్లులతో మెలిపెట్టడం తదితర కారణాల వలన రద్దయిందనీ చెప్పారు. ఈ ఏడాది బ్యాంక్ అకౌంట్లు, బియ్యం కార్డులు ఇంకా ఇతర పథకాలు పొందు తున్నట్లు అయితే పథకం వర్తించదనీ చెపు తున్నారు. అసలు ఏ పథకం కోసమైనా అర్జీ దారులకు దరఖాస్తు చేసుకున్నప్పుడు చెప్పాల్సిన నిబంధనలు ఖాతాల్లో డబ్బు జమ చేయాల్సిన రోజున కొత్త నిబంధనలు అమలు చేస్తూ ఆ నిబంధనలు కూడా అందరికీ తెలియజేయకుండా అమ్మఒడి కోసం ఎదురు చూసే తల్లులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం న్యాయం కాదనీ చెప్పారు. పాత నిబంధనల తో గత ఏడాది లబ్ధిపొందిన తల్లులు అందరికీ ఈ ఏడాది డబ్బులు జమ చేయాలని టి డీ పి తరుపున డిమాండ్ చేశారు.

# వైభవంగా సింహాద్రి నాథుని స్వర్ణ పుష్పార్చన





సింహాచలం (విజయ భాను న్యూస్) : సింహాద్రి నాథుని స్వర్ణ పుష్పార్చన వైభవంగా కన్నుల పండుగగా బంగారు సంపెంగలతో స జరిగింది ప్రతి గురువారం, ఆదివారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన భక్తులు ప్రతీ వారం పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ చేయించు కుంటున్నారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి - పర్యావరణ పరిరక్షణకు సహకరించండి

## 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు




విశాఖపట్నం : 29వ వార్డ్ లో ప్లాస్టిక్ నియంత్రణ కోసం జీవీఎంసీ అధికారులు ఏర్పాట్లు చేసిన మీటింగ్ కి ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ శ్రీ ఉరికిటి నారాయణ రావు ని పిలవడం జరిగింది..అనంతరం వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ... మన నిత్య జీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు... ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి, ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని, ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జనపనార లేదా క్లాత్ సంచులని వినియోగించడాన్ని జనరంజకం చేయాలి. ముఖ్యముగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులని మాత్రమే ఉపయోగించాలి, అందుకోసం జనపనారతో తయారు చేసిన సంచులను ఉపయోగించాలి. పర్యావరణానికి ఇవి ఎలాంటి హాని చేయవు. వీటిని వాడి పడేసిన తర్వాత కొద్ది రోజులకే కరిగి భూమిలో కలిసిపోతుంది. ఒక ప్లాస్టిక్ కవరు భూమిలో కరిగిపోవుటకు 10లక్షల సంవత్సరాలు పడుతుంది. కావున వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.

# విజయభాను

## సంపాదకీయం

### మంకీ పాక్స్...

ఒకనాడు కేవలం ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకున్న మంకీ పాక్స్ వైరస్ ఇప్పుడు ప్రపంచాన్ని ఆవరించనుందా? కరోనా మాదిరి మహమ్మారిగా మారనుందా? నివృత్తి జరిగేంతవరకు అనేక అనుమానాలు, సందేహాలు వెలువడుతూనే ఉంటాయి. తెలుగు నాట మసూచి, పెద్ద అమ్మోరు, స్ఫోటకంగా పిలిచిన వైరస్‌కు ఇది సోదరి. ప్రస్తుతానికి అలాంటి తీవ్ర హెచ్చరికలు వెలువడలేదుగానీ కరోనా నేపథ్యంలో అనేక వార్తలు భయపెడుతున్నాయి. ఇది పాక్స్ జాతికి చెందిన వైరస్‌గా కోతుల్లో గుర్తించినందున దానికి 'మంకీ పాక్స్' అని పేరు పెట్టారు. ఇది మసూచికి సంబంధించిందైనప్పటికీ అంతటి ప్రమాదకారి కాదని కొందరు అంటున్నా, అప్పుడే నిర్ధారించలేమని మరికొందరు హెచ్చరిస్తున్నారు. వరియోలా మేజర్, వరియోలా మైనర్‌గా పిలిచిన వైరస్‌లు మసూచి కారకాలు, ఇది గత శతాబ్దిలో 30 కోట్ల మందిని, అంతకు ముందు మరో ఇరవై కోట్ల మందిని బలి తీసుకుందని అంచనా. పదహారవ శతాబ్దిలో బ్రిటన్‌లో దీన్ని స్మాల్ పాక్స్ అని పిలిచారు. 1980లో ప్రపంచంలో పూర్తిగా నిర్మూలించినట్లు ప్రకటించి ఈ వైరస్ ఇప్పుడు అమెరికా, రష్యాల్లోని రెండు పరిశోధనా సంస్థలలో మాత్రమే ఉంది. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం, మంకీ పాక్స్ నుంచి ప్రపంచం గట్టి సవాళ్లను ఎదుర్కొంటున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధిపతి టెడ్రోస్ అధనోమ్ గెబ్రియోసస్ జెనీవాలో జరిగిన సమావేశంలో చెప్పారు.

ఐరోపా, ఉత్తర అమెరికా, ఆసియా ఖండాల్లోని 15 దేశాల్లో మే నెల మూడవ వారం వరకు 120 నిర్ధారణ లేదా అనుమానాస్పద కేసులు నమోదైనాయి. ఒక ప్రాంతం లోని జనాభాతో మరొక ప్రాంత జనాభాకు సంబంధం లేనప్పటికీ ఇన్ని చోట్ల వ్యాప్తి చెందటం ఆసక్తి కలిగిస్తున్నదని ఆఫ్రికా లోని కాంగోలో పదేళ్ల క్రితం ఈ వైరస్ మీద పరిశోధన చేసిన అమెరికా శాస్త్రవేత్త అనే రిమోయిన్ చెప్పారు. ఇది మసూచి సంబంధిత వైరస్ కనుక కరోనా మాదిరి వ్యాప్తి చెందదని మరో శాస్త్రవేత్త జే హూపర్ అన్నారు. ఇది సోకిన వ్యక్తులు దగ్గినపుడు అతి సమీపంలోని వారికి మాత్రమే సోకే అవకాశం ఉందన్నారు. ఇది సోకిన వారు ఎలాంటి చికిత్స లేకుండానే కొన్ని వారాల తరువాత ఎక్కువ మంది కోలుకుంటారని కూడా హూపర్ అంటున్నారు. ఇది ప్రాథమిక దశలో ఉన్నందున ఇప్పటికిప్పుడే నిర్ధారణగా దేన్నీ చెప్పలేమని మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని మరో వైరాలజిస్టు గుస్తావ్ పాలాసియో చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఇది కనిపించినప్పటికీ ఐరోపా, అమెరికాల్లో వ్యాప్తి చెందటానికి ఉన్న సంబంధం ఇంకా తెలియలేదు. ప్రస్తుతానికి మన దేశంలో ఈ వైరస్ దాఖలాలు లేవు. సోకిన దేశాల నుంచి వచ్చిన వారి మీద నిఘా వేసి, లక్షణాలున్నవారి నుంచి రక్త నమూనాలను సేకరించాలని ఆదేశించారు. స్త్రీ-పురుషుల సంపర్కం ద్వారా మంకీ పాక్స్ వ్యాపించదని భావించిన ఈ వైరస్ ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని మార్చుకొనేట్లు చేసింది. బ్రిటన్‌లో వెలువడిన కేసులలో ఎక్కువ మంది స్వలింగ, ద్విలింగ సంపర్క పురుషుల్లో కనిపించింది.

సంబంధం లేని దేశాల జనాభాలో ఇది కనిపించటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మసూచి (స్మాల్ పాక్స్)ను పూర్తిగా నిర్మూలించినందున దాని సోదరి మంకీ పాక్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంతకాలంగా భావిస్తున్నారు. బలహీనంగా, రోగనిరోధకశక్తి తక్కువగా ఉండేవారిలో మంకీ పాక్స్ సోకవచ్చని భావిస్తున్నారు. కాంగోలో కనిపించిన తరువాత 39 ఏళ్లకు 2017 నుంచి నైజీరియాలో రెండు వందల నిర్ధారిత, ఐదు వందల అనుమానాస్పద కేసులు నమోదయ్యాయి. 2003లో ఘనా నుంచి దిగుమతి చేసుకున్న ఎలుకల నుంచి అమెరికా లోని ఇల్లినాయిస్ కుక్కలకు, ఆ తరువాత 70 మంది స్థానికులకు సోకింది. బ్రిటన్‌లో తొలి కేసు నైజీరియా వెళ్లి వచ్చిన పురుషుడిది కాగా తరువాత వారికి ఎలాంటి ప్రయాణ చరిత్ర లేదు. అమెరికా లోని మసాచుసెట్స్‌లో ఒకరికి నిర్ధారణైంది. అతను ఇటీవలే కెనడా వెళ్లి వచ్చినట్లు తేలింది. దాంతో 119 మిలియన్ డాలర్ల విలువగల మంకీ పాక్స్ వ్యాక్సిన్లు సరఫరా చేయాలని అమెరికా సర్కార్ కోరిందని బవేరియన్ నోర్డిక్ కంపెనీ ప్రకటించింది. అంతకు ముందే ఇచ్చిన ఆర్డర్‌తో కలిపితే 299 మిలియన్ డాలర్లని, కోటీ 30 లక్షల డోసుల మేర కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. వీటిని 2024-25లో సరఫరా చేస్తారు. మంకీ పాక్స్ సోకినవారిలో నూటికి పది మంది మరణించినట్లు గత సమాచారం వెల్లడిస్తున్నది. పరిశోధనకు తెచ్చిన కోతుల్లో 1958లో మంకీ పాక్స్ కనిపించింది. మానవుల్లో తొలి కేసు 1970లో నమోదైంది. ఇది వివిధ పద్ధతుల్లో , రకరకాలుగా సోకే అవకాశం ఉంది. వైరస్ ఉన్న జంతువు మనిషిని కరచినా, దాని రక్తం, స్రవించిన ద్రవాలను ముట్టుకున్నా, ఈకలను తాకినా రావచ్చు. ఎలుకలు, ఉడుతలు, వైరస్ సోకిన జంతు మాంసాన్ని...సరిగా ఉడికించకుండా తిన్నా ఈ వైరస్ సోకుతుంది. సంభోగం ద్వారా కూడా సంక్రమించవచ్చు.

## వైద్య శిబిరంకు విశేష స్పందన



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ శ్రీ షిరిడి పద్మసాయి ఆలయ 26 వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు మరియు మందులు పంపిణీ మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఆలయ ప్రాంగణంలో గురువారం ఉదయం నుండి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందజేశారు. శిబిరాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## ఘనంగా షిరిడి పద్మసాయి ఆలయ 26 వ వార్షికోత్సవ వేడుకలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ పీఎం పాలెం చివరి బస్టాప్ వద్ద నున్న శ్రీ షిరిడి సాయి పద్మసాయి ఆలయ 26 వ వార్షికోత్సవం వేడుకలును గురువారం ఘనంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రేత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ 26 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, దర్శనానికి భారీగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయకమిటీ ముందస్తుగానే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

## విశాఖ దక్షిణంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ జన్మదిన వేడుకలు

**- పేదలకు,వృద్ధులకు ఆహార పొట్లు పంపిణీ, సామాజిక కార్యక్రమాలు చేసిన అభిమానులు**



విశాఖసిటీ/ దక్షిణ నియోజకవర్గం(విజయభాను న్యూస్): సహృదయుడు,అందరికీ అందుబాటులో ఉండే సీతంరాజు సుధాకర్ మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని జీవీఎంసీ 31 వ వార్డ్ వైసీపీ ప్రెసిడెంట్ బత్తిన నాగరాజు,వార్డు ఇంచార్జి బత్తిన నవీన్ కుమార్ లు ఆకాంక్షించారు.రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,దక్షిణ నియోజకవర్గ వైసీపీ నాయకుడు సీతంరాజు సుధాకర్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం బత్తిన నాగరాజు,బత్తిన నవీన్ కుమార్ ల సారథ్యంలో పేదలకు,వృద్ధులకు ఆహార పంపిణీ చేసారు.దొండపర్తి,ద్వారకానగర్, రైల్వేస్టేషన్, ఆర్టీసీకాంప్లెక్స్ ప్రాంతాల్లో యాచకులకు,వృద్ధులకు ఆహారాన్ని పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ చేస్తున్నసేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని అయన పుట్టిన రోజు సందర్భంగా దాదాపు మూడువందలమందికి ఆహారం పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు శ్రీకాంత్,అర్జీ రాజేష్,అర్జీ సురేష్,జితేందర్,మంగళ రామ్,మైలపల్లి ప్రతాప్,హరి యాదవ్,చిన్ని తదితరులు పాల్గొన్నారు.



**రెండోసారి రాజ్యసభకు ఎంపిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయ సాయి రెడ్డి ని తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు మరియు వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖా గుడివాడ అమరనాథ్.**

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : చవితి రా.11.06; పునర్వసు సా.4.21; రా.వ.1.08ల 2.54.

**శుక్రవారం 03-06-2022**

a **మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

b **వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

c **మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యమ్రాల్లో పాల్గొంటారు.

d **కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

e **సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

f **కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత

.i **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

j **మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

k **కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# ప్లాస్టిక్ నిషేధానికి రెండు రోజులే గడువు

**- ఆర్. కె. బీచ్ లో వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్**



విశాఖపట్నం :ప్లాస్టిక్ నిషేధానికి రెండు రోజులే గడువు వుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గురువారం రాత్రి 7.00 గంటలకు ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఐస్క్రీం బళ్ళు, ఛాట్ మసాలా బళ్ళు, పానీ పూరి, మిక్సర్, తదితర తినే ఆహార పదార్థాలు అమ్మే చిల్లర వ్యాపారులకు నిషేధిత ప్లాస్టిక్ వాడరాదని స్వయంగా తెలియజేశారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ ను నగరంలో పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని, సాధ్యమైనంత వరకు కాగితపు, వస్త్ర, జూట్ సంచులను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. నగర పరిశుభ్రతకు జివిఎంసి చేస్తున్న కృషికి మీ సహాయ సహకారాలు అందించాలని వ్యాపారులకు, సందర్శకులకు విజ్ఞప్తి చేశారు. వ్యాపారస్తులు, తినుబండారాలను ఇకపై ప్లాస్టిక్ పేపర్ బదులు విస్తరాకులు, అరటి ఆకులు, స్టీలు ప్లేట్లు, చెక్క, స్టీల్ స్పూన్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ అమ్మిన, వినియోగించిన అపరాధ రుసుం వసూలు చేస్తామని తెలిపారు.

బీచ్ కు వచ్చే ప్రతి ఒక్క సందర్శకులు సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ బదులు స్టీల్ వాటర్ బాటిల్స్ వెంట పెట్టుకుని రావలెనని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీచ్ సందర్శకులకు, దుకాణాదారులకు క్లాత్ సంచులను పంపిణీ చేశారు.

పర్యాటక ప్రాంతమైన ఆర్. కె. బీచ్ ను పరిశుభ్రంగా ఉంచేందుకు జివిఎంసి యంత్రాంగానికి వ్యాపారులతో పాటు సందర్శకులు సహకరించి మన విశాఖ నగరాన్ని దేశంలోనే ఆదర్శ నగరంగా, ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా నిలపాలని విజ్ఞప్తి చేశారు.

దుకాణాలకు ప్లాస్టిక్‌విడనాడాలని, "మంచి అలవాట్లు పాటిద్దాం - షాపింగ్ కోసం గుడ్డ సంచులనే వాడదాం" అనే స్టిక్కర్లను ఆటోలకు స్వయంగా కమిషనర్ అతికించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎసిపి వెంకటేశ్వర రావు, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.



# తురువోలు ఉన్నత పాఠశాలలో మోటివేషనల్ తరగతులు



దేవరాపల్లి / చీడికాడ, (విజయభాను న్యూస్) : ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తురువోలు చీడికాడ మండలం అనకాపల్లి జిల్లాలో 9, 10 తరగతుల,ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు రెండు రోజులపాటు విద్యార్థులకు నైతిక విలువలు, స్టడీ స్కిల్స్, లక్ష్య సాధన, స్టేజ్ ఫియర్ అధిగమించటం, టైం మేనేజ్మెంట్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, పబ్లిక్ స్పీకింగ్, ఫెయిల్యూర్ మేనేజ్మెంట్, మంచి అలవాట్లను డెవలప్ చేసుకోవడం వంటి 12 రకాల అంశాలతో శిక్షణా తరగతులు నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఇటువంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేటట్లు గా చేయవచ్చని కార్యక్రమ నిర్వాహకులు కప్పల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్వశిక్ష అభియాన్ నన్నయ అడిషనల్ ప్రాజెక్ట్ కాలేజీ ఆర్డినేటర్ శ్రీనివాస్, ఏ ఎం ఓ శ్రీనివాస్, జీసీడీఓ రాజేశ్వరి, సీఎంఓ ప్రసాద్, శైలజ, సత్య ప్రసాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి అద్భుతంగా ప్రసంగించారు. అనంతరం శిక్షణా కార్యక్రమ మెంటార్స్ అందరిని శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి భోజన ఏర్పాట్లకు కావలసిన ఆర్థిక సహాయాన్ని పుట్టా మల్లికార్జున రావు,ఏపీటీఎఫ్ చీడికాడ మండల శాఖ అధ్యక్షులు జి.పి. ఏ నాయుడు, ఫైల్స్ ని సురేష్, అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. రాజశ్రీ, ఉపాధ్యాయులు సుసీల్ కుమార్ ఇంపాక్ట్ కోర్ టీం మెంబర్స్ శ్రీనివాస్ సోను, ఆర్.వెంకటేశ్వర్రావు, సిహెచ్. గిరి వరప్రసాద్,మెంటార్స్ నాగమణి, సాధన, అభిషేక్, ఇందిరా, డి. ఎన్ మూర్తి, ఈరోతి సతీష్ కుమార్, ఉదయ్ భాస్కర్, జగదీశ్ కుమిలి, కణితి బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అవగాహన కార్యక్రమం





సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) నియోజకవర్గం లోని డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ సిందిపుట్టు గ్రామంలో డుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కమిటీ నియామకానికి ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడే పలు సూచనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు బడుగు బలహీన వర్గాలకు రోజురోజుకు ఆకాశాన్ని తాకిన నిత్యావసర సరుకుల ధరలు పెంచుతు. మోసం చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజ వ్యతిరేకవిధనలు తిప్పి కోట్టలని అన్యాయాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సభ్యత నమోదు చేసుకోవాలనీ అలాగే బూత్ స్థాయి కమిటీలు అన్ని పంచాయతీ లో కార్యకర్తలు సిద్ధపడాలని నిర్వయించిన ఈ సమావేశం లో ముఖ్యతిది గా హాజరై నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఇందిరమ్మ మనవడు యువనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయాలని పాచిపెంట శాంతకుమారి పిలుపునిచ్చారు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే గిరిజనులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ...

అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయి మోహన్ రావు, డుంబ్రిగుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లోముకుంధ్నాయుడు ఉపాధ్యక్షుడు బాక సులోచ. ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు కిల్లో జగన్నాథం ఎస్ టి సెల్ వైస్ ప్రెసిడెంట్ పలకిఆనంద్ రావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోల్లోరి మధుసూదన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి నర్సయ్య, హుకుంపేట మండలం యూత్ కాంగ్రెస్ సిదరి లింగన్న,కార్యకర్తలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ కె.రాము ఆధ్వర్యం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడిన 36 కేజీల గంజాయి



అల్లూరి సీతారామరాజు, జిల్లా, విజయ బాను న్యూస్, అనంతగిరి పోలీస్ స్టేషన్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జంక్షన్ లో తేదీ 01-06-2022 దిన అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ కె రాము తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహద్ హుస్మన్ అనే వ్యక్తి 36 కేజీల గంజాయితో పట్టుబడడం జరిగినది.ఈ దినం అనగా తేదీ :02-06-2022 దిన అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి డి బాబు పై వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## అప్పన్న ను దర్శించుకున్న సినీ నటి మిశ్రాశర్మ



సింహాచలం (విజయ భాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని చిత్ర పరి శ్రమకు చెందిన కథానాయకి మిత్రశర్మ స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు ఆమెకు ఆలయంలో ముందుగా కప్పస్తంభం ఆలింగనం కావించి స్వామివారి దర్శనం తదుపరి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించి ఆలయ పర్యవేక్షకులు పాలూరి నరసింహారావు ప్రసాదాలను అందజేశారు వీరితో ధర్మకర్త మండలి సభ్యులు శ్రీదేవి వర్మ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనికోన మండలం లో అక్రమ తువ్వఇసుక రవాణా పట్టించుకోని అధికారులు

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం గచ్చకాయల పోర గ్రామం నుండి కాట్రేనికోన మీదుగా అమలాపురం వరకు లారీల సహాయంతో అక్రమ తువ్వఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది ఈ విషయమై రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు . కోనసీమ అల్లర్ల దృష్ట్యా నెట్వర్కు ఆపడంతో దీనినే ఆసరాగా తీసుకుని తువ్వ ఇసుక మరియు మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా పోతోంది .రాత్రి పగలు ప్రశ్నించేవాడు లేకపోవడంతో ఈ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటూ రహదారులపై రెచ్చిపోతున్నారు .ఈ విషయమై స్థానికులు స్థానిక కాట్రేనికోన రెవెన్యూ కార్యాలయానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేకపోవడం జరుగుతుంది.

# చిమిడిపల్లి గ్రామస్తుల జోలికొస్తే ఊరుకునేదిలేదు

## జెడ్పీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి. మండలం నాన్-షెడ్యూల్ ఏరియా బీంపోలు పంచాయతీ చిమిడిపల్లి గ్రామంలో గ్రామాన్ని భూస్వాములు ఆక్రమించిన విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతగిరి తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్ విచారణ చేప్పట్టారు జడ్పీటీసీ దీసరి.గంగరాజు పాల్గొన్నడం జరిగింది ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ దిగువ చిమిడిపల్లి గ్రామానికి సంబంధించి 55,56 సర్వే నెంబర్ల పరిధిలో ఉన్నది గ్రామాన్ని ఖాళీ చెయ్యా లని,గ్రామంలో చుట్టుప్రక్కల ప్రహరీ గోడలు నిర్మిస్తూ గిరిజనుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నభూస్వాములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పూర్వం నుండి స్థిరనివాసం ఏర్పచుకొని ఉంటున్న గిరిజనులకు ఊరు ఖాళీ చెయ్యా లని దౌర్జన్యం చెయ్యడం సబబు కాదని, ఇటువంటి పనులకు పాల్పడితే భూస్వాములకు తరిమి కొడతామని హెచ్చరించడం జరిగింది.ఈ గ్రామానికి సంబంధించిన భూముల రికార్డులు తారుమారు చేసి ప్రైవేట్ సర్వేలతో శాటిలైట్ మేపీంగ్ మార్ఫింగ్ చేసి భూస్వాములు ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ,దిగుసిమీడిపల్లి, ఎగువసిమీడిపల్లి గ్రామలకు గ్రామ కంఠం భూములను రక్షణ కల్పించలని డిమాండ్ చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలనిఅల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్కి, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి శ్రీ రోణంకి. గోపాలకృష్ణ గారికి గిరిజన సంఘం స్థానిక గిరిజనులు పిర్యాదుచేయగా ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు ఈ రోజు అనంతగిరి తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్ రెవెన్యూ బృందం విచారణ చేపట్టగా గ్రామం చుట్టుపక్కల ప్రహరీ గోడలు తీసిన పునాదులు, వేసిన గోడలు ఉండడంతో వాస్తవం అని తేలింది. ఈ విషయంపై ఉన్నతాధికారులకు విచారణ నివేదిక పంపుతామని అనంతగిరి తహసీల్దార్ వెంకటవరప్రసాద్ తెలిపారు గిరిజనులకు భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదని నాన్-షెడ్యూల్ ఏరియా నుండి షెడ్యూల్ ఏరియా మారుతుందని,క్రయవిక్రయాలు ఆపాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి శిరగం.అశోక్, టోకురు సర్పంచ్ కిల్లో. మోస్య, గుమ్మకోట ఎంపిటిసి తవ్విటినాయుడు, గిరిజన సంఘం అధ్యక్షుడు జ్యేష్ట. వెంకటరమణ,ప్రగతిశీలా మహిళ నాయకురాలు అనురాధ,రెవెన్యూ బృందం సర్వేయర్ శ్రీనివాస్,బాలకృష్ణ ఆర్.ఐ సింహచలం,గ్రామస్తులు మిరియాల. వెంకటరావు,మాదల. కన్నయ్య అప్పన్న, పెంటయ్య, రాజు,రాళ్ళగెడ్డ, వార్డు మెంబర్ సింహచలం,నీలన్న మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# నాట్యంలో బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్న బాలలు



గాజువాక (విజయభాను న్యూస్): పారిశ్రామిక ప్రాంతం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో గురువారం బాలలు నాట్యంలో, బృంద చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్లు బి.తనూష బాలలకు నాట్యంలో శిక్షణ ఇవ్వగా, షగుఫ్తా అజ్మీ, రోషన్ బేగం, ఆశ, సిరి బృంద చర్చలో తర్ఫీదు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలపై బాలలు చర్చించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ కవి కె. సత్తిరాజు, కార్మిక నాయకులు బి. సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కుర్చీల ఆటను నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో.. "గాయత్రి హెూమం"



విశాఖపట్నం, (విజయభాను న్యూస్ ) : పురాణ, ఇతిహాస గ్రంథాలపై.. విద్యార్థుల్లో.. పెరిగిన అవగాహన.. విశాఖ, పాత నగరంలో ఉన్న వివేకానంద సంస్థలో.. వేసవి శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. యోగాసనాల శిక్షణతో పాటు పురాణ, ఇతిహాస గ్రంథాలపై అవగాహన కల్పిస్తున్నారు. భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా.. చిన్నారులచే.. స్వయంగా శ్రీ గాయత్రి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. పురాణ, ఆధ్యాత్మిక, ఇతిహాస గ్రంథాలపై విద్యార్థుల్లో చక్కని అవగాహన పెరిగింది. వివేకానంద సంస్థ నిర్వహిస్తున్న.. వేసవి శిక్షణా శిబిరాలు.. మనో, ఆధ్యాత్మిక వికాసానికి ఎంతగానో దోహద పడిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.. విద్యార్థులతోపాటు సమస్య మహిళా సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సత్యదేవుడ్ని దర్శించుకున్న

### ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జగన్నాధరావు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం.జగన్నాధ రావు దంపతులు గురువారం శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ తాడి.గుర్రాజు, దేవస్థానం పిఆర్వోఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం అపహరణ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఇంటిలో బంగారం చోరీకి గురైనట్లు భీముని పట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందిందనీ పోలీసులు తెలిపారు. తగరపువలస,గాంధీ బొమ్మ దగ్గర 3వ అంతస్థులో నివాసం ఉంటున్న కంచుబోయిన కనకరాజు కుటుంబం మంగళవారం రాత్రి తన ఇంట్లో ఎండాకాలం కావడంతో పై అంతస్థులో ఉన్నామనీ తలుపులు వేయకుండా పడుకున్నారు. కాగా బుధవారం ఉదయం సుమారు 5గంటలకు లేచి నప్పుడు డ్రస్సింగ్ టేబుల్ డస్క్ తెరచి ఉండడం చూసి ఆయన భార్య చూసారు. అందులో చిన్న బాక్స్ లో మూడు న్నర. తులాల బంగారం, సుమారు 87,500 విలువ బంగారం పోయిందనీ క్రైం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిసి ఫుటేజీల ద్వారా దోషులు గుర్తింపు

ఆనందపురం : ఆనందపురం మండలం లోని వేములవలస కోడలి లో ఇటీవల చోటు చేసుకున్న టిడిపి ఫ్లెక్సీల చించివేత వివాదంలో దోషులను విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు అనుచరులు గుర్తించారు. ఈ కూడలిలో వివిధ చోట్ల పార్టీ అభిమానంతో కోరాడ నాగభూషణరావు వర్గం వారు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇవి ఓర్వలేని ఆ పార్టీ ప్రత్యర్థి వర్గీయులు గత నెల 22వ తేదీన చించివేశారు. దీనిపై కోరాడ నాగభూషణ రావు తనయుడు వేములవలస పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేసారు. అనంతరం సిసి ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించినట్లు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. తమ పార్టీకి చెందిన ప్రత్యర్థి వర్గం కార్యకర్తలు ఇందుకు ప్రోత్సహించినట్లు ధృవీకరించామని తెలిపారు. ఈ విషయంపై భీమిలి నియోజకవర్గం టిడిపి నాయకులు తీవ్రంగా స్పందించారు. సొంత పార్టీ దారులే ఇలా అరాచకాలకు పోతే పార్టీ పరువు దిగజారు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పార్టీ హైకమాండ్కు తీసుకువెళతామని వారు చెబుతున్నారు.

### ఏ కొత్తపల్లి పాఠశాలకు మనబడి

# నాడు నేడు నిధులు మంజూరు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ కొత్తపల్లి కు మనబడి నాడు-నేడు పథకం కింద 42 లక్షల గ్రాంటు మంజూరు అయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. స్వర్ణలత మాట్లాడుతూ మనబడి నాడు-నేడు పథకం కింద మొదటి విడత రివాల్వింగ్ ఫండ్ 6 లక్షల ముప్పై వేలు విడుదలయ్యాయి అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం వలన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చబడి కొత్త రూపాన్ని సంతరించుకుంటాయి అని పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడతాయి అని పాఠశాలలో డ్రాప్ అవుట్ రేట్ తగ్గించ బడి పాఠశాలకు విద్యార్థులు ఆకర్షితులు అవుతారని ఆమె అన్నారు.

విడుదల చేయబడిన గ్రాంటు సక్రమంగా ఖర్చు చేసేందుకు గాను తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఏర్పాటు చేయబడిన సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు సైట్ ఇంజనీర్ సంతోష్, సచివాలయము ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్వేత, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేఖ, సి ఆర్ పి మాధవి పాఠశాల కమిటీ చైర్మన్ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ సర్పంచ్ అనాధికారంగా

## జేసీబీ లతో మట్టి తవ్వకాలు




భీమునిపట్నం(విజయభాను న్యూస్) భీమిలీ మండలం, నారాయణరాజుపేట గ్రామ పంచాయితీ ఎర్రచెరువు లో అధికార వై సీ పీ గ్రామ సర్పంచ్ కాద. సూర్యనారాయణ అనాది ,కారంగా అక్రమంగా జేసిబి లతో ట్రాక్టర్స్ లారీలతో మట్టిని తీసి అమ్మకాలు చేస్తున్నారని. ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా చెరువులో మట్టిని జేసిబి లతో తవ్వి తన అధికార బలముతో ఆడిగినవారిపై తిరగ బడుతూ బెదిరి స్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ హెూదా లో ఉండి గ్రామంలో గల ఆస్తులు ను పరిరక్షించవలసిన గ్రామ సర్పంచ్ ఈ విధముగా ప్రవర్తించడం వలన గ్రామ ప్రజలు సర్పంచ్ ను ప్రశ్నిస్తున్నారు .

అలాగే..

గ్రామ సచివాలయం అధికారులు మరియు రెవిన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ ఆధికారులు కూడా గ్రామ సర్పంచ్ అక్రమ మట్టి తవ్వకాలు వ్యాపారాలను చూసి చూడకుండా వుంటూ సహాయసహకారాలు అందిస్తూన్నారని గ్రామ ప్రజలు రైతులు వాపోతున్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి, మండల పరిషత్ కార్యాలయంలో రేపు తే3, 06:22 దీన అనంతగిరి ఎమ్పీపీ శెట్టి నీళవేణి, అధ్యక్షతన మండల పరిషత్ కార్యా లయంలో మండల సర్వసభ్య సమావేశం జరుగును,

ఈసమావేశమునకు , జెడ్పీటీసీ, ఎంపీటీసీలు సర్పంచ్ లు,మండ లంలోగల అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావలెనని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్ తెలిపారు.

# ఇగ్నో అడ్మిషన్లు ప్రారంభం

- జూలై 2022 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం
- అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా,
- డిగ్రీ, పీజీ కోర్సులలో ఆన్‌లైన్ విధానంలో ఆడ్మిషన్లు
- గడువు తేదీ జూలై 31, 2022

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2022 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలకు ప్రకటన జారీ చేసింది. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, దిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, మరియు అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

https://ignouadmission.samarth.edu.in

అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువుతేదీ జూలై 31, 2022. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని 5 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యాసంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్‌లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థులకోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదాఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈ-మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

**గడువు తేదీ: 31.07.2022**

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.1,00,000/- విరాళం




అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి తెలంగాణ రాష్ట్రం రుక్మాపూర్ మెదక్ కు చెందిన తొడుపునూరి.లింగం రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఏఈవో బ్రమరాంబ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో శ్రావణ శుద్ధ విదియ శ్రీ సత్యదేవుని పుట్టిన రోజు నాడు శ్రీ స్వామివారి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో బ్రమరాంబ అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కాపారపు.శివ పాల్గొన్నారు.

### సామాజిక సేవలో సిక్కుల కృషి ప్రశంసనీయం

గాజువాక : పవిత్ర గ్రంథం గురు గ్రంథ్ సాహిబ్ ను రూపకల్పన చేసిన మహెూన్నత వ్యక్తి గురు అర్జున్ అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురుద్వారా సాధ్ సంఘత్ ఆధ్వర్యంలో సిక్కు మతం యొక్క 5 వ గురువు,సిక్కు మతంలో తొలి అమరవీరుడు అర్జున్ సింగ్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గాజువాక బీసీ రోడ్డు,కాకతీయ కూడలిలో చలివేంద్రం ద్వారా రోజ్ మిల్క్ పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు.

# ఎన్టీపీసీలో బాలికల శిక్షణా తరగతులు





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం ఎన్టీపీసి సింహాద్రి ఆధ్వర్యంలో బాలికా సాధికారత మిషన్ లో భాగంగా ఎన్టీపీసి సింహాద్రి సమీప ప్రభుత్వ పాఠశాలల నుండి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలకు వేసవి శిక్షణా తరగతులను నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులలో భాగంగా గురువారం సంయుక్త మహిళా సమితి ప్రెసిడెంట్ ఎన్టీపీసి నోయిడా శ్రీమతి కిరణ్ సింగ్ శిక్షణ పొందుతున్న బాలికలతో ఇంటరాక్షన్ అయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా సాధికారత యొక్క ప్రధాన ఉద్దేశం 10 నుంచి 12 సం,,ల వయసు ఉన్న ఆడపిల్లలకు అవసరమైన విద్య,ఆరోగ్యం మరియు ఆత్మరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడమని అన్నారు.సామాజిక బావోద్వేగ ఆలోచనా నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు సాధికారత కల్పించడం విద్యావ్యవస్థకు అవసరమని అన్నారు.ఈ శిక్షణా తరగతులలో భాగంగా ఎన్టీపీసి సింహాద్రి బాలికలకు రెసిడెన్షియల్ వసతి,ఆహారం,ట్రాక్ సూట్,షూస్ ,యూనిఫాం వంటి సౌకర్యాలను అందించడంతో పాటు సురక్షితమైన వాతావరణంలో రెగ్యులర్ హెల్త్ చెకప్ కూడా నిర్వహిస్తుందని అన్నారు.వీటితో పాటు యోగా,సెల్ఫ్ డిఫెన్స్ ,ఆర్ట్స్& క్రాఫ్ట్ లు,సింగింగ్,డాన్స్ ,కంప్యూటర్ పబ్లిక్ స్పీకింగ్ ,స్పోర్ట్స్ టీం స్పిరిట్ వంటి శిక్షణలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత మరియు లింగ వైవిద్యం వంటి సమస్యలపై అవగాహనా తరగతులను నిర్వహించబడతాయని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం అమ్మాయిల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను పెంపొందించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని అన్నారు.అనంతరం బాలికా సాధికారతా శిక్షణా తరగతులకు సింహాద్రి యాజమాన్యం చేసిన అద్భుతమైన ఏర్పాట్లను ఈ సందర్భంగా శ్రీమతి కిరణ్ సింగ్ ప్రశంసించారు.బాలికా సాధికారత ఇంటరాక్షన్ లో భాగంగా దీపికా లేడీస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో సియస్సార్ నిధులతో శారీరక వికలాంగులకు 10 నంబర్ ట్రైసైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు లేడీస్ క్లబ్ లో స్టిచింగ్ మరియు ట్యూషన్ క్లాస్ హాల్స్ ను కూడా ప్రారంభించారు.

# రోడ్డు భద్రత నియమాలు అవగాహన



అనకాపల్లి జిల్లా(విజయభాను న్యూస్) : జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు గురించి అవగాహన కల్పిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని, ప్రమాదాలు వలన జరిగే పరిణామాలు గూర్చి వివరిస్తూ, MV Act అతిక్రమించిన వారిపై చలాన్లు విధిస్తూ, ప్రమాదాలు నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు మరియు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, మరియూ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న బుషెస్ ను క్లియర్ చేస్తున్న పోలీసులు.

# నాటు సారా బట్టీలు పై పోలీసుల దాడి



అనకాపల్లి రూరల్ (విజయభాను న్యూస్): అనకాపల్లి జిల్లా నుండి నాటుసారాను నిర్మూలించాలనే ఉద్దేశంతో పరివర్తన2.0 కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్., ఆదేశాల మేరకు నాటుసారా బట్టి పై రావికమతమం పోలీసులు దాడి చేశారు. సారా తయారికి ఉపయోగపడే పాత్రలు, బెల్లం పులుపు నిల్వ చేసే డ్రమ్ములు తదితర వస్తువులను దహనం చేసి, కేసు నమోదు చేశారు. రావికమతమం మండలం, గదబపాలెం గ్రామ సమీపంలో నాటుసారా బట్టిపై ఎస్సై జోగారావు కు రాబడిన సమాచారం పై సిబ్బందితో దాడి చేసి నాటుసారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు సుమారు 1400 లీటర్లను ధ్వంసం చేసిన రావికమతమం పోలీసులు.

# సాయినాధుని ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి

*- సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*



విశాఖపట్నం(విజయభాను న్యూస్): షిరిడి సాయి నాధుని ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారము ఆమె హనుమంతువాకలోని విశాఖ షిరిడి సాయి సంస్థానం వారి ఆహ్వానం మేరకు శ్రీ సాయి నాధుని మందిరంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మేయర్ దంపతులను స్వాగతం పలికి పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీ షిరిడీ సాయి సంస్థానం వారు నిర్వహిస్తున్న సాయినాధుని 5వ వార్షికోత్సవ మహెూత్సవంలో పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. సాయినాధుని ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సాయి దయతో నగర అభివృద్ధి జరగాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో విశాఖ శిరిడీసాయి సంస్థాన వ్యవస్థాపకులు బి ఉదయలక్ష్మి, సమాచార హక్కు చట్టం కమిషనర్ బి వి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో దొంగతనం చేస్తున్న యువకునిపై కేసు నమోదు



అచ్యుతాపురం, విజయ భాను న్యూస్) : ఉప్పవరం గ్రామంలో గడిచిన నాలుగో నెల 5వ తారీఖున అర్ధరాత్రి సమయంలో రామా లయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో అక్రమంగా చొరబడి రూ.9000లు చోరీకి పాల్పడిన గాలి అప్పలరాజుపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. ఇతనిపై సబ్బవరం, మునగ పాక, పరవాడ మండలాల పరిధిలో ఉన్న ఆలయాల్లో జరిగిన దొంగ తనాల్లో నింది తునిగా కేసులు నమోదు కాబడినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిది విశాఖ జిల్లా, జ్ఞానాపురంకు చెందిన వ్యక్తిగా గుర్తిం చారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా ఉంటాయని పోలీసులు తెలిపారు.

# ప్లాస్టిక్ వద్దు... పేపర్ సంచులు ముద్దు









జనరల్ వి శ్రీరామ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు తగ్గించాలని విశాఖ నగరాన్ని సిటీ ఆఫ్ డెస్టినీ అని అంటారు అని నగరాన్ని శుభ్రం గా వుంచుకుంటే నగరానికి పర్యాటకులు ఎక్కువగా వస్తారని దీనివలన దీని వలన ఆటో డ్రైవర్లకు జీవనోపాధి దొరుకుతాది అని చెప్పారు,,కొంతమంది వక్తలు మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం జరిగితే న్యాయం కోసం ఎక్కడికో వెళ్ళవలసిన అవసరం లేదని న్యాయ వ్యవస్థే కార్మికుల వద్దకు వస్తాదని చెప్పారు. కొంతమంది వక్తలు మాట్లాడుతూ తాము చిన్నతనం నుంచి ప్లాస్టిక్ ను నిషేదించండి అనే నినాదాన్ని చిన్నప్పంుంచి అలకిస్తున్నం అని చెప్పారు,,ప్రపంచంలో న్ ప్లాస్టిక్ ను కనుగొనడం నిజంగా ఏంతో గొప్ప అని ప్లాస్టిక్ వలన ఎన్నో ఉపయోగాలు కూడా వున్నాయి అని ప్లాస్టిక్ వాడకం వలన ప్రపంచ ప్రజలకు యెన్నో సేవలు అందుతున్నాయి అని ప్లాస్టిక్ వాడకం చాలా కాంఫర్టబుల్ గా వుంటుందని రీసైక్లింగ్ కీ కూడా ఉపయోగ పడుతుందని కానీ ఎక్కువగా వాడితే ఆ ప్లాస్టిక్ వలన పర్యావరణ కే ముప్పు వాటిల్లే ప్రమాదం వుంది అని చెప్పారు. ఈ కార్యక్రమానికి వొచ్చిన ప్రజలు కార్మికులు ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడకం వలన చాలా వుపయోగాలు వున్నాయి అని అన్ని ఉపయోగాలు క్లాత్ పేపర్ బ్యాగ్ల వాడకం వలన లేవు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించే కన్న ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించి అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకాన్ని దూరం చేస్తే మంచిది అంతే గానీ ప్లాస్టిక్ ను నిషేధించడం వలన ఎలాటి లాభం లేదు అనే అభిప్రాయాన్ని కార్మికులు వ్యక్తం చేశారు.అదే విధంగా ఒక విద్యార్థిని ప్లాస్టిక్ బ్యాగ్స్ తయారు చేయడానికి పెద్దగా ముడిసరుకు అవసరం లేదని రీసైక్లింగ్ ద్వారా తయారు చేసుకోవచ్చని పేపర్ బ్యాగ్స్ జోట్ బ్యాగ్స్ తయారీకి ముడిసరుకు కోసం చెట్లను నరక వలసి వుంటుందని దీనివలన విలువైన అటవీ సంపద దెబ్బతినే అవకాశం వుంది అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది,,ఈ అభిప్రాయం మీద వక్తల వద్దనుంచి సరిఅయిన సమాధానం రాలేదు,,అమెరికా లో పేపర్ బ్యాగ్స్ తయారీ కోసం రిజర్వ్ ఫొరెస్టు వుంటాయి అని చెప్పారు,,ఇంకా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయ మూర్తి ప్రశాంత్ మిశ్రా,ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రసాద్ రెడ్డి,కలెక్టర్ మల్లిఖార్జున్,మున్సిపల్ కమిషనర్ లక్ష్మి షా,పోలీస్ కమిషనర్ సిహీచ్ శ్రీకాంత్,,మరియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం జగనన్న లక్ష్యం

ఆరోగ్యశాఖ విషయంలో ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని చెప్పారు.

ప్రజలందరికీ ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసేందుకు జగనన్న ఏ మాత్రం వెనుకాడటంలేదని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మెడికల్ కళాశాలల వరకు ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణం, ఆధునికీకరణ, వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ఏకంగా 16 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. 40 వేలకుపైగా నియామకాలు చేపట్టామని వెల్లడించారు. పూర్తి ఉచితంగా అన్ని రోగాలకు వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా, నాణ్యంగా, ఉచితంగా అందాలంటే అధికారుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని చెప్పారు.

**నిర్లక్ష్యం వీడితే చాలు**

తాను ఈ మూడేళ్లలో పలు ఆస్పత్రులు సందర్శించానని అన్ని చోట్లా మంచినీటి కొరత, అపరిశుభ్రత, నిర్వహణలో లోపాలు, టాయిలెట్లు సరిగా లేకపోవడం.. లాంటివి గమనిస్తూనే ఉన్నానని తెలిపారు. ఇవన్న చాలా చిన్న చిన్న సమస్యలని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇవి పెద్దవిగా కనిపిస్తున్నాయని చెప్పారు. సరైన సమయంలో స్పందిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించుకుంటే సరిపోతుందని, అధికారులు చిత్తశుద్ధితో ఉంటేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న వారందరి సంక్షేమం గురించి కూడా మనం ఆలోచించాలని చెప్పారు. వారందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అందున్నాయో లేదో చూడాలన్నారు. ప్రతి ఉద్యోగికి సంబంధించిన వివరాల్లోకి వెళ్లాలని, ఏ ఒక్కరికి, ఎక్కడ సమస్య ఎదురైనట్లు గుర్తించినా.. సదరు ఏజెన్సీలపై చర్యలకు వెనుకాడొద్దని చెప్పారు. ఏఎన్ఎంలు, ఇతర ఫీల్డ్ సిబ్బంది బయోమెట్రిక్ విధానం వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర వ్యాప్తంగా పదే పదే తన దృష్టికి తీసుకొస్తున్నారని, వారి అభ్యర్థనలోనూ న్యాయం ఉందని, ప్రత్యామ్నాయ పద్ధతులను ఆలోచించాలని ఆదేశించారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి ఎన్హెచ్ఎం లక్ష్యాలు ఏమున్నాయి.. వాటిని ఎంతవరకు రీచ్ అయ్యాం.. ఇప్పుడు జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో మనం ఎలా లక్ష్యాలను చేరుకోవాలి అనే విషయాలపై అందరికీ అవగాహన ఉండాలని చెప్పారు. ఆ మేరకు పనిచేయాల్సిందేనని స్పష్టంచేశారు. ఎన్హచ్ఎం నిధులను సక్రమంగా వినియోగించుకోవడంలేదని, మెడికల్ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల ఆ నిధులు మురిగిపోతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయని, ఏ ఆస్పత్రిలోనూ ఇలాంటి పరిస్థితులు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎన్హెచ్ఎం నిధులను అంతా సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు.

**కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో ఏ ప్రభుత్వాలకూ సాధ్యం కానంతగా కోట్ల రూపాయలు ఖర్చుచేస్తుంటే.. ఇప్పటికీ కొన్ని పీహెచ్‌సీల్లో మందులు బయటకు రాస్తున్నారని ఈ పరిస్థితి మారాలని చెప్పారు. ఎక్కడా, ఎప్పుడూ టెస్టులుగాని, మందులుగాని బయటకు రాయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆస్పత్రులకు కావాల్సిన అన్ని మెటీరియల్స్ అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, అయినా సరే కొన్ని ఆస్పత్రుల్లో మెటీరియల్ కొరత కనిపిస్తోందని చెప్పారు. ఎలుకలు, దోమలు ఆస్పత్రుల్లో ఎందుకు ఉంటున్నాయని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించి ఈ సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.

**పీహెచ్ సీల్లో కాన్పులు జరిగేలా చూడండి**

రాష్ట్రంలోని అన్ని పీహెచ్ సీల్లో కాన్పులు జరిగేలా చొరవ చూపాలని మంత్రి తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో నెలకు కనీసం 10 కాన్పులైనా జరిగేలా కచ్చితంగా ప్రయత్నించాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో కాన్పులు జరగకపోవడం వల్ల టీచింగ్, జిల్లా ఆస్పత్రులపై ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, నోటిఫికేషన్ విడుదల చేయాలని వివరించారు. ఏపీ ఎం ఎస్ ఐడీసీ ద్వారా కొనుగోలు చేస్తున్న పరికరాల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, నాణ్యతను పరిశీలించే టెక్నికల్ టీమ్‌లో సంబంధిత వైద్యులు కూడా ఉండేలా చూడాలని సూచించారు. కావాల్సినన్ని ఆస్పత్రులు నిర్మిస్తున్నాం, కావాల్సినంత సిబ్బందిని నియమిస్తున్నాం, కోట్లాది రూపాయలతో పరికరాలు కొనుగోలు చేస్తున్నాం.. అయినా సరే కొన్నిచోట్ల టెస్టులు బయటకు రాస్తున్నారు.. ఈ పరిస్థితి మారాలని మంత్రి తెలిపారు. ల్యాబ్‌లలో ఉన్న వైద్య పరికరాల మెయింటినెన్స్‌కు సంబంధించి కాలిబ్రేషన్ సక్రమంగా జరుగుతోందా..? లేదా అని ప్రశ్నించారు. క్వాలిటీ ఎజ్యూరెన్స్ స్కీమ్ కింద కాలిబ్రేషన్ చేయాలని ఇది సక్రమంగానే చేస్తున్నారా అని అడిగారు. వైద్య విభాగంలో ప్రతి ఒక్కటి పారదర్శకంగా జరగాల్సిందేనని స్పష్టంచేశారు. పరికరాల నిర్వహణకు కూడా ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తోందని, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని చెప్పారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, వైద్య శాఖలో ప్రొఫెనల్ ఐడీలు, ? ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు, ప్రభుత్వ ఆస్పత్రుల మ్యాపింగ్ లాంటి వన్నీ గడువులోగా పూర్తికావాలని చెప్పారు. ప్రభుత్వ ఆశయాలకు, జగనన్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల ఉన్నతాధికారులంతా పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ ఒక్కరి ప్రయోజనాల కోసం పనిచేయదు

ప్రారంభోత్సవంలో సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఎనిమిదేళ్ల క్రితం ఒక అద్భుతమైన ఉద్యమాన్ని నిర్మించి రాష్ట్రాన్ని సాధించుకున్న అనేక మంది ఉద్యమకారులు, మేధావులు, ప్రత్యేకించి న్యాయవాద మిత్రులకు అభినందనలు తెలిపారు. అన్ని వర్గాల వారు మహోన్నత ఉద్యమం చేసి తెలంగాణ సాధించుకున్నారని కొనియాడారు. 8 ఏళ్ల క్రితం ఎన్నో సందేహాలు, ఎన్నో చర్చల మధ్య తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఎనిమిదేళ్ల అనుభవం ఆ సందేహాలన్నింటినీ పటాపంచలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో న్యాయ వ్యవస్థ అభివృద్ధి కూడా ఎంతో కీలకమని అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ ఎన్వీ రమణ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ వ్యవస్థ ఒక్కరి ప్రయోజనాలకోసం పనిచేయదని... సమాజం, ప్రజలందరి సంక్షేమమే న్యాయవ్యవస్థకు ముఖ్యమని స్పష్టం చేశారు.

**తెలుగులో మాట్లాడాలని నిర్ణయించుకున్నా..**

"తెలుగు భాషను గౌరవించి, తెలుగు సంస్కృతికి పట్టం కట్టిన ఈ నేలపై ఈరోజు తెలుగులో మాట్లాడాలని నిర్ణయించుకున్నా. న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావాలని భావించి భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కృషి చేస్తున్నాను. న్యాయవ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందని, దానిపట్ల విశ్వాసం, అవగాహన పెంచాలని, సమాజంలో ఆరోగ్యవంతమైన చర్చ జరగాలని.. ఏడాది కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించాను. ఈ పర్యటనల్లో న్యాయ వ్యవస్థ, న్యాయ విధానాల గురించి ప్రజలకు వివరించడంలో ఎంతో కొంత సఫలీకృతమయ్యానని భావిస్తున్నా. అవసరం ఉన్నప్పుడు ఆసుపత్రికో, ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినట్లుగా ఎలాంటి అపోహలు లేకుండా వివాదాలు వచ్చినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించే విధంగా ఒక సులువైన పద్ధతిని కనుక్కున్నాం. ప్రజలకు చేరువగా న్యాయ వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం సూచించిన విధానాన్ని అమలు చేస్తూ.. ఇవాళ 32 జిల్లాల న్యాయసమాహారాన్ని ప్రారంభించుకున్నాం" అని జస్టిస్ ఎన్వీ రమణ వివరించారు.

**న్యాయ వ్యవస్థలో అతి పెద్ద సంస్కరణ..**

"మనది సంక్షేమ రాజ్యం. ప్రజలకు సంక్షేమ పాలన అందించడం మనకు రాజ్యాంగం అప్పగించిన బాధ్యత. పరిపాలనలో భాగంగా అవసరంలో ఉన్నవారికి, అణగారిన వర్గాలకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. అవసరం ఉన్న వారికి న్యాయం కూడా అందించాలనేది న్యాయ వ్యవస్థలోని ప్రధాన విధానం. విస్తృత సంక్షేమమే పాలనగా, దేశ న్యాయ వ్యవస్థలో తెలంగాణ నేడు ఒక కొత్త అధ్యయనానికి తెర తీసింది. సాధారణ పరిపాలన వికేంద్రీకరణతో పాటు న్యాయ సేవల వికేంద్రీకరణకు తొలి అడుగు వేసింది. న్యాయం నాలుగు పాదాలపై నడిచి ప్రజల వద్దకు గడప గడపకూ చేరేలా ఇవాళ ఒక అపూర్వమైన యాగానికి సంసిద్ధులమయ్యాం. ఈ మహత్తరమైన కార్యానికి తెలుగు నేల వేదిక కావడం.. ఒక తెలుగువాడిగా ఎంతో గర్వపడుతున్నాను. నేటితో 13 జ్యుడిషియల్ యూనిట్లు ఏకంగా 35 జ్యుడిషియల్ యూనిట్లుగా మారనున్నాయి. దేశంలో ఇంత భారీ స్థాయిలో న్యాయ వ్యవస్థ వికేంద్రీకరణ జరగడం ఇదే తొలిసారి. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు ఎన్టీఆర్ పరిపాలనలో సంస్కరణలు తీసుకొచ్చి మండల వ్యవస్థను తీసుకొచ్చారు. అదే తరహాలో అతిపెద్ద సంస్కరణ ఇవాళ న్యాయ వ్యవస్థలో జరిగింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రజలు, కక్షిదారులు, న్యాయవాదులపై ఉంది. అప్పుడే ఈ వికేంద్రీకరణ ఫలితాలు అందరికీ అందుతాయి" అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

**పరిధి దాటి మాట్లాడితే చర్యలు తప్పవు: జస్టిస్ ఎన్వీ రమణ**

"న్యాయవ్యవస్థపై అవగాహన లేని వారికి సూచనలు చేస్తున్నా. ఇటీవల కొందరు కోర్టు తీర్పులకు వక్రభాష్యాలు చెబుతున్నారు. ఉన్నత స్థానంలో ఉన్నవారిపై అభాండాలు వేస్తున్నారు. న్యాయవ్యవస్థ ఏ ఒక్కరి ప్రయోజనం కోసమో పనిచేయదు. వ్యవస్థను చక్కబెట్టుకోలేని కొందరు కోర్టులను తప్పుబడుతున్నారు. సమాజం, ప్రజలందరి సంక్షేమమే న్యాయవ్యవస్థకు ముఖ్యం. పరిధి దాటి మాట్లాడితే రాజ్యాంగపరంగా చర్యలు తప్పవు. పరిధి దాటనంత వరకు న్యాయవ్యవస్థకు అందరూ మిత్రులే. దాటిన వారిని ఉపేక్షించడం రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్యం నిలబడాలంటే న్యాయ వ్యవస్థ చాలా ముఖ్యం. నిష్పక్షపాత, బలమైన, స్వేచ్ఛాయుత న్యాయ వ్యవస్థ అవసరం" అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

## దళారులు లేని రాజ్యం...పేద ప్రజల పక్షం...

**- సీఎం జగన్ తోనే ప్రగతి సాధ్యం - ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు**



మండపేట(విజయభాను న్యూస్): దళారులు లేని రాజ్యం తమదని మండపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్ ఛార్జ్ ,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పేద ప్రజల పక్షాన నిలుస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం సి ఎం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. మండపేట9వ వార్డు లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మండపేట 9వ వార్డులోని ఆ వార్డు ఇన్ ఛార్జ్ గురజాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమన్నా ఉంటే చెప్పమని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మరోసారి వైసీపీ ప్రభుత్వానికి దీవెనలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు ఎమ్మెల్సీ త్రిమూర్తులకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

ఈ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏకంగా రూ.1.41 లక్షల కోట్లు, నేరుగా సామాన్యులు, నిరుపేదల ఖాతాల్లో జమ చేసిందని వివరించారు. తెలుగుదేశం హయాంలో ఉన్నట్లు జన్మభూమి కమిటీలు, దళారులు ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ఓర్వలేని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గా రాణి, మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు ఉండమట్ల శ్రీనివాసు, మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జిల్లా పరిషత్ సభ్యులు కుడిపూడి భవాని రాంబాబు, వైస్ చైర్మన్లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ళ నారాయణరావు, కో అప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్ కౌన్సిలర్లు మందపల్లి రవికుమార్,చిట్టూరి సతీష్ మెండు బాపిరాజు,కొవ్వాడ బేబీ , అప్పన్న బాబు, శెట్టి కళ్యాణి, మెండు భవాని అమల దాసు లక్ష్మి , వార్డ్ ఇంచార్జ్ మందపల్లి రుద్ర కాంత్ , దేవస్థానం చైర్మన్ సూరంపూడి సత్య ప్రసాద్ , నాయకులు వల్లూరు రామకృష్ణ, యారమాటి వెంకన్న బాబు ,నక్కా సింహాచలం, పలివెల సుధాకర్, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, మున్సిపల్ క మిషనర్ టి రామ్ కుమార్ లు పాల్గొన్నారు.

# అప్పన్న సేవలో సుప్రీమ్ కోర్టు ఆఫ్ ఇండియా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్







సింహాచలం: శ్రీవరాహ లక్ష్మి నరసింహ స్వామి వారిని గురువారం హానర్బుల్ జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఏపీ హై కోర్ట్ చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ ఈఓ ఎం వి సూర్య కళ మర్యాదగా పూర్వక స్వాగతం పలికి కప్ప స్తంభం ఆలింగనము బేడా ప్రదక్షిణచేసి స్వామివారి దర్శనం తదనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి పటము ప్రసాదములు ఇచ్చి సత్కరించారు.

వీరితో పాటు జిల్లా న్యాయాధికారులు జాయింట్ కలెక్టర్ ఆర్ డి ఓ భీమిలి ఆర్ డి ఓ విశాఖపట్నం తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తులు పోర్టు సందర్శన

- జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై ఆరా
- సాదర స్వాగతం పలికిన పోర్ట్ చైర్మన్ కే.రామ్మోహన్ రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సుప్రీం కోర్టు జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్ , ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, విశాఖ పట్నం జిల్లా జడ్జిలు గురువారం విశాఖ పట్నం పోర్టు అధారిటీని సందర్శించారు. విశాఖపట్నం పోర్టు చైర్మన్ కె. రామమోహనరావు జడ్జిలకు సాదరంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు, వివిధ రకాల సరుకులను రవాణా చేయడానికి పోర్టులో ఉన్న వసతులను, పోర్టు ఇన్నర్ , ఔటర్ హార్బర్ లలో జరుగుతున్న సరుకు రవాణా అంశాలను చైర్మన్ వివరించారు.

పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులు, పోర్టు పురోభివృద్ధిపై పోర్టు యాజమాన్యానికి సుప్రీం కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు.

# జులై 8,9 తేదీల్లో జరగనున్న వైయస్ఆర్ సీపీ ప్లీనరీ కి స్థలం పరిశీలన



గుంటూరు (విజయభాను న్యూస్): గురువారం గుంటూరు జిల్లాలోని నాగార్జున యూనివర్శిటీ సమీపంలో జులై 8,9 తేదీల్లో జరగనున్న వైయస్ఆర్ సిపి ప్లీనరీ కి స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్రఇంధనం,ఆటవీ, పర్యావరణం, భూగర్భ గనుల శాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,సజ్జల రామకృష్ణరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, తలశీల రఘురామ్ తదితరులు.






ఢిల్లీ ఈ పర్యటనలో ఉన్న విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని భక్తిపూర్వకంగా కలుసుకుని స్వామివారి ఆశీస్సులు అందుకున్న రక్షణ శాఖ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ(డి ఆర్ డి ఓ) ఛైర్మన్ సతీష్ రెడ్డి.

## గిరిజన విశ్వవిద్యాలయానికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ పై

# పరిశోధన ప్రాజెక్ట్ మంజూరు

**- వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.వి.కట్టిమణి**



విజయనగరం(విజయభాను న్యూస్): సనాతన భరతీయ విజ్ఞానం అద్వితీయమైనద అని దాన్ని లోతుగా అధ్యయనం చేసి దానికి నూతన విజ్ఞానానికి జోడిస్తే అది మరింత ప్రజా ఉపయోగకరంగా ఉంటుంది అని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య తేజస్వి కట్టిమణి అన్నారు.

నేషనల్ కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూదిల్లీ వారు సీటీయూ, అంధ్ర ప్రదేశ్ కి భారతీయ విజ్ఞానం ప్పై పరిశోధన నిమిత్తం పద్దెనిమిది లక్షలు మంజూరు చెసారు.

అని ఈ నిధులతొ గిరిజన వైద్య విధానాలు, పసరు మందులు వాటిలొగల అయుర్వెదిక్ గుణాలు పై పరిశోధించడ మే కాక వివిధ ఆకులు, బెరడు, దుంపలు, మొక్కలు, వేళ్ళు, పుష్పాలు, గింజలు మరియు గిరిజనులు వైద్యం కొరకు ఉపయొగించే పద్దతులను గుర్చి లోతుగా అద్యయనం చెయ్యదం జరుగుందని ఈ పరిశోధనా ప్రాజెక్ట్ నిడివి రెండుసంవత్సరాల కాలంలొ ఈ పరిశొదనా కార్యక్రమాలు జరపదానికి తగు ప్రణాళికలు సిద్దంచేసామనీ ఆచర్య కట్టిమణి తెలుపారు. ఈ ఫలితాలతొ ప్రజా ఉపయొగమైన వివిధ పసరు మందులు, ఆయుర్వెద మందు లు, గిరిజన తెగలు ఉపయొగించే మందులు వాటి ఆరొగ్య ప్రయొజనాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, పరిశోధించి నివేదికను రుపొందిస్తామని ఆచర్య కట్టిమణి తెలిపారు.

# ఏపీ ప్రభుత్వ తీరు చూస్తుంటే టూరిస్టు డెస్టినేషనుగా విశాఖ పేరు చెడగొట్టేలా ఉంది

- స్వచ్ఛభారత్ నిధులు ఏం చేస్తున్నారు? - కేంద్ర పథకాలలో ఏపీకి పెద్దపీట వేస్తున్నాం
- బీజేపీ జనసేనల కూటమి 2024 లో అధికారానికి రావటం ఖాయం
- ఎంపీ (రాజ్యసభ) జీవిఎల్ నరసింహారావు




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఏపీ ప్రభుత్వం తీరు చూస్తుంటే టూరిస్టు డెస్టినేషనుగా విశాఖకు ఉన్న పేరు చెడగొట్టేలా ఉందని ఎంపీ (రాజ్యసభ) జీవీఎల్ నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ పర్యటనలో భాగంగా ఆయన స్థానిక బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ నిధులు ఏం చేస్తున్నారు? నగరం అంతా మురికిమయంగా ఉంది. బీచ్ అధ్వాన్నంగా తయారైంది. రుషికొండ బీచ్ లో బిజెపి స్వచ్ఛభారత్ నిర్వహిస్తోందన్నారు..రుషికొండ టూరిజం రిసార్టు పునర్నిర్మాణం వెనక కుంభకోణం ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుకు కూడా వక్ర భాష్యాలు చెపుతున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా అక్కడ ఏడునక్షత్రాల రిసార్టు నిర్మాణం ఏమిటి? ఢిల్లిలో కాంగ్రెస్ నేతలు నేషనల్ హెరాల్డ్ ఆస్తులకోసం డమ్మీ కంపెనీ పెట్టారు. ఇక్కడ కూడా ఈ వైకాపా అలాటి స్కెచ్చే వేసిందా? అదే గాని జరిగితే బిజెపి ఊరుకోదు.రుషికొండకు బ్లూ ఫ్లాగ్ టూరిజం హోదా ఉంది. దాన్ని చెడగొట్టేలా ఉన్నారు.ఏపీలో ఇపుడే కాదు. రాష్ట్ర విభజన నాటినుంచీ కేంద్ర అభివృద్ధే తప్ప రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధే లేదు.ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో రహదారులకే 8.16 లక్షల కోట్లు కేటాయించారు. జాతీయ రహదారులు రెట్టింపుకన్నా ఎక్కువ అయ్యాయి. అన్ని రాష్ట్రాలకన్నా ఏపీకి అధిక నిధులు ఇచ్చి విభజన నష్టాలు పూరించాము. 20.74 లక్షల ఇళు ప్రధానమంత్రీ ఆవాస్ యోజన కింద ఏపీకి లభించాయి. ప్రధాని ఎన్ని పధకాలు పెడితే అన్నిటా ఏపీకి పెద్ద పీట వేశాం. ప్రజలకు ఈ విషయాలు చెప్పటానికి ఇంటింటి ప్రచారం చేస్తాం. ఈనెల ఆరు ఏడు తేదీల్లో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఏపిలో పర్యటిస్తారు. ఆరున విజయవాడలో పార్టీ సమావేశం, ఏడున రాజమండ్రిలో బహిరంగ సభ జరుగుతాయి. జులై నాలుగున ప్రధాని మోది అల్లూరి సీతారామరాజు జన్మ స్థలమైన భీమవరం వస్తారు. ఆజాదీకా అమృత మహొత్సవాల్లో పాల్గొంటారు.

ఏపీ మీద మేము దృష్టి కేంద్రీకరించాం. ప్రజలు మోదీజీ సుపరిపాలనను గుర్తించారు. బిజెపి జనసేనల కూటమి 2024 లో అధికారానికి రావటం ఖాయం! అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశము మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, మేడపాటి రవీంద్ర, నీలాపు విజయానంద రెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, బాల రాజేశ్వర రావు పాల్గొన్నారు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com